

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,26 అక్టోబర్ 2025
8 పేజీలు


# మొంథా తుఫాన్‌కు
# ముందస్తు జాగ్రత్త చర్యలు

- వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లాలోని అన్ని మండలాలలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో 'మొంథా తుఫాన్' ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం సాయంత్రం అత్యవసర సమావేశం నిర్వహించి తుఫాన్ ముందస్తు చర్యలపై అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ 'మొంథా తుఫాన్' కారణంగా ఏలూరు జిల్లాలో ఈనెల 28, 29 తేదీలలో తీవ్రమైన గాలులు వీస్తాయని,భారీవర్షాలు కురుస్తాయని, తీవ్రగాలులకు హోర్డింగ్లు, స్థంబాలు, బలహీనంగా ఉన్న చెట్లు, శిధిలావస్థలో భవనాలు, పూరిళ్లు వంటివి కూలిపోవచ్చని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసిందని, వీటి కారణంగా ఎటువంటి ప్రాణ నష్టాలు సంభవించకుండా అధికారులు భద్రతాచర్యలు తీసుకోవాలని ,ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్లు, స్తంభాలను, బలహీనంగా ఉన్న చెట్లు తొలగించాలని,శిధిలావస్థలో ఉన్న భవనాలు,లోతట్టుప్రాంతాలలోని ప్రజలనుసు రక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.తీవ్రగాలులు కారణంగా ఆస్బెస్టాస్, ఐరన్‌రేకులు ఎగిరిపోయి అవకాశం ఉందన్న హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. నదులు, చెరువులలోనికి ప్రజలెవ్వరూ ఈతకు వెళ్లకుండా,మత్స్యకారులు చేపల వేటకువెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి పరిశీలించాలన్నారు.కొల్లేరు లంక ప్రాంతాలలోని ప్రజలు చేపలవేటకు వెళ్లకుండా ఆయా గ్రామాలలో ప్రజలకు తెలియజేయాలన్నారు.మొంథా తుఫాన్' కారణంగా జిల్లాలో

- తరువాయి 2లో..

# చిన్నారుల్లో దృష్టిదోషాలను
# చిన్నతనంలో గుర్తిస్తే నివారించొచ్చు

- సానా సతీష్ బాబు ఫౌండేషన్ - ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో చిన్నారి నేత్రాలు - సంరక్షణ
- మంత్రి పార్థసారధి,ఎంపి పుట్టా మహేష్,ఎమ్మెల్యే బడేటి






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్‌ఆర్ పేట ఈదర సుబ్బమ్మదేవి నగరపాలక ఉన్నతపాఠశాల ప్రాంగణంలో శనివారం సానా సతీష్ బాబు ఫౌండేషన్–ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో చిన్నారి నేత్రాలు – సంరక్షణ సేవాకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పిల్లల్లో దృష్టి దోషాలను చిన్నతనంలోనే గుర్తిస్తే వెంటనే నివారించవచ్చని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతీ ఇంటిలోనూ స్మార్ట్ ఫోన్లు వాడకం ఎక్కువైందని, ఇంట్లోచిన్నపిల్లలకు వారి తల్లితండ్రులు స్మార్ట్ ఫోన్లు అందుబాటులో ఉంచడంతో వాటితో పిల్లలు ఎక్కువసేపు గడుపుతున్నారని,దీనివల్ల వారిలో దృష్టిదోషాలు వచ్చే అవకాశం ఉందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు, గార్డెనింగు, పరిసరాలు పరిశుభ్రత,వంటిపాఠ్యేతర కార్యకలాపాలు పట్ల ఆసక్తి కలిగించాలన్నారు. పార్లమెంటు సభ్యులు పుట్టామహేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ఆయన స్ఫూర్తితో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఏలూరు జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో

- తరువాయి 2లో..

# మంతా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు
# సన్నద్ధంగా ఉండాలి

- రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ వర్షాలు
- తీరం దాటే సమయంలో గంటకు 90 - 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు
- జిల్లా అధికారులకు, సిబ్బంది సెలవులు రద్దు
- 24/7 అందరు అందుబాటులో ఉండాలి



**భీమవరం,మేజర్ న్యూస్:** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి "మంతా తుఫాన్ " ప్రభావాన్ని జిల్లా యంత్రాంగం సమర్ధవంతంఎదురుకునేందుకు ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముందస్తు సన్నాహక చర్యలపై శనివారం రెవిన్యూ డివిజనల్ అధికారులు,తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "మంతా తుఫాన్ " కారణంగా ఈనెల 26 నుండి

- తరువాయి 2లో..



# టీచర్లలో టెట్ టెన్షన్ !

- సుప్రీం ఆదేశాలతో నోటిఫికేషన్
- ఇప్పిటికే విధుల్లో ఉన్న టీచర్లపై ప్రభావం
- ఈ వయస్సులో నా.. అంటూ ఆందోళన

**ఏలూరు,సూర్య ప్రతినిధి :** ఉపాధ్యాయ వర్గాల్లో ఇప్పుడు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ ) కొత్తగా గుబులు రేపింది. సర్వీస్‌లో ఉన్న టీచర్‌లు కూడా ఈ పరీక్షలో అర్హత సాధించాలని తాజాగా సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి అనుగుణంగా ప్రభుత్వం టెట్ నిర్వహణకు ఏర్పాటు చేస్తోంది.2021 నుంచి టెట్ నిర్వహిస్తున్నారు. దీనికి ముందు సర్వీస్‌ల్లో ఉన్న అన్ని మేనేజ్మెంట్స్ పరిధిలో టీచర్స్ ఈ తీర్పు వర్తిస్తున్నదని పేర్కొన్నారు. తాజాగా ఉన్నత న్యాయస్థానం జారీ చేసిన తీర్పు వేలమంది టీచర్లను ఆందోళనలోకి నెట్టింది. వాస్తవానికి టెట్ తర్వాత టీచర్ల భర్తీ అంతంతా మాత్రంగానే సాగింది. ఉపధ్యాయుల అర్హత విషయంలో ఇప్పటి వరకు ఎస్.జి.టి, స్కూల్ అసిస్టెంట్‌లు ఎంపిక చేస్తూ వస్తున్నారు. అయితే టెట్‌అన్ని

- తరువాయి 2లో..

# పాలకొల్లు - ఆచంట రహదారి
# నిర్మాణానికి శంకుస్థాపన

- చేసిన మంత్రి రామానాయుడు
: రూ.1కోటి 50 లక్షల వ్యయం అంచనా



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** వైసిపి ఐదేళ్లపాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదని అటువంటి వైసీపీకి జరిగిన ఓటు వేసిన ఇరవై ముప్పై శాతం ప్రజలు ఎందుకు వేసేమోననే ఆలోచన చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని పదో వార్డు ఎస్సీ ప్రాంతంలో శనివారం రూ.కోటి 50 లక్షలతో పాలకొల్లు– ఆచంట ప్రధాన సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రామానాయుడు 10,11ఎస్సీ వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ రెండు వార్డుల్లో తాను ఎమ్మెల్యేగా గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని,మళ్లీనేడు కూటమి ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. పాలకొల్లు పట్టణంలో దళిత వార్డుల్లో

- తరువాయి 2లో..

# టీచర్లలో టెట్ టెన్షన్!

**మొదటిపేజి తరువాయి**

మేనేజ్మెంట్ కింద ఉన్న స్కూల్లో ఉపాధ్యాయలకు వర్తిస్తుందని, వరుసగా రెండేళ్ల లో టెట్ అర్హత సాధించాలని కోర్టు నేరుగా నిర్దేశించింది.

**– ఆమ్మో.. ఇప్పుడు పరీక్షనా ? –** ఇంతకుముందు టీటీసీ, బిఈడి వంటి అర్హతలు పరిగణలోకి తీసుకొనే వారు. ఈ అర్హత ఆధారంగా విధులు నిర్వహిస్తున్న వారిలో అనేకమంది పదవీ విరమణకు చేరువలో ఉన్నారు. ఉదాహరణ కు ఒక్క ఏలూరు జిల్లా లోనే వేలమంది ఉపాధ్యాయలు ఉన్నారు. ఎస్.జి.టి లుగా 4వేల 945 మంది, స్కూల్ అసిస్టెంట్లు గా ఐదు వేల 245 మంది పని చేస్తున్నారు. వీరిలో టెట్ ఇంతకుముందు రాసిన వారిసంఖ్య స్వల్పమే. తాజా నిర్వహించిన డిఎస్సిలో 2031మంది అర్హత సాధించారు. వీరిలో కూడా చాలామంది టెట్ పరీక్ష రాసారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 4వేల 413 పాఠశాలాలు ఉండగా వీటిలో ఆరు లక్షల నాలుగు వేల,284 మంది విద్యార్థులున్నారు.ఇలాంటి పరిస్థితిలో ఇప్పటికే వేల మంది టీచర్స్ ఇన్ సర్వీస్లో ఉండగా వీరికి కూడా టెట్ నిర్వహించాలని న్యాయస్థానం పేర్కొంది. చాన్నాళ్ళు సర్వీస్లో ఉండగా తాము కూడా ఇప్పుడు పరీక్ష రాయడం సాధ్యమేనా అనే ఆందోళన ఉంది.సూప్రీం కోర్టు తీర్పు ప్రాకారం ఎట్టి పరిస్థితి లలో టెట్ రాయాలి. వచ్చే రెండేళ్ల లో టెట్ పూర్తి చేయాలి.ఇప్పటి కే 2089 నాటికీ ఉపాధ్యాయలుగా నియమితులయిన వారిలో అత్యధికలు పదవి విరమణకు చేరువలో ఉన్నారు.అయిదేళ్లు దగ్గరగా ఉన్న వారికీ కొంత మినహాయింపు ఇచ్చారు. ఏలూరు జిల్లా లోపదవి విరమణ చేయబోయే వారి సంఖ్య 450 వరకు ఉంటుందని అంచనా.అలాగే ఇలాంటి వారందరికీ ఇక పదోన్నతి ఉండదు. ఇదికూడా ఆందోళన కలిగించేదిగా ఉందని ఉపాధ్యాయలు వాపోతున్నారు. అలాగే ప్రభుత్వం కోర్టు తీర్పు ను సవాల్ చేయాలిసింది పోయి నేరుగా టెట్ నిర్వహణ కు సిద్దపడటం పై కొందరు గుర్రు గా ఉన్నారు.

– ఉపాధ్యాయ సంఘాల మాటేంటి ? –ఉపాధ్యాయ సంఘాలు కోర్టు తీర్పుపై భిన్న రీతుల్లో ఉన్నాయి. ఇన్ సర్వీస్లో ఉన్నవారికి మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారు. సర్వీస్లో ఉన్నా వారంతా టెట్ రాయడం ఏమిటనే వాదన చేస్తున్నారు. ప్రభుత్వం కలుగచేసు కొని పరిష్కారంకొనుగోనాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మిగిలిన రాష్ట్రల మాదిరిగా రివ్యూ పిటిషన్ వేయాలని మరికొందరు డిమాండ్ చేస్తున్నారు.

# పాలకొల్లు - ఆచంట రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

**మొదటిపేజి తరువాయి**

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 45 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రెండు వార్డులకు కలిపి 12 కోట్లతో పనులు చేశామన్నారు. ఒకనాడు దుర్వాసనతో మురికి కూపంగా ఆక్రమాలతో కనిపించే శంభుని చెరువుని అబ్దుల్ కలాం హెల్త్ పార్క్ సుందర వనంగా నిర్మించామని, మరో 40 లక్షలతో పార్కును అభివృద్ధి చేశామని, పట్టణంలో 9,12 వార్డుల్లో గల డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా తీర్చేలా పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. గత టిడిపి ప్రభుత్వంలో 3.50 కోట్లతో భవనాన్ని నిర్మిస్తే గత ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెట్టకు పోగా కనీసం రంగులు కూడా వేయలేదు అన్నారు. 14 కోట్లతో దమయపర్తి మురుగు కాలువ ప్రక్షాళన, 15 కోట్లతో మంచినీటి పథకం పనులు చేపట్టామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో టిడ్కో గృహాలను నిర్మిస్తే గత వైసిపి ప్రభుత్వం బ్యాంకులో తాకట్టు పెట్టి 5వేల కోట్లను పక్కదారికి మళ్ళించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు,గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది,కొల్లి కొండ ప్రసాద్, తుల రామలింగేశ్వర రావు, జక్కంపూడి కుమార్,బత్తుల మేరీ నిర్మల కుమారి, బుగ్గే ఆనంద్ బుగ్గే బాబురావు బుగ్గే రవి 30 సత్యనారాయణ పీతల ఆనంద్ కుమార్ బత్తుల శ్యామ్ శివ కుమార్ మీసాల రామచంద్రరావు చీర సత్యనారాయణ గోనేటి గణేష్,కొల్లు ఉదయ పవన్ కుమార్ నడిపల్లి రామాంజనేయులు పొట్నూరి వెంకట రమేష్ సంగుల విజయలక్ష్మి ఎర్రంశెట్టి దుర్గాభవాని ప్రసాదుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దుర్గేష్ను కలిసిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్



**– స్పిన్నింగ్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించినట్లు వెల్లడి**

**పెరవలి, మేజర్ న్యూస్ :** శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అక్టోబర్ 25వ తేదీ శనివారం ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృ తిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ను క్యాంపు కార్యాల యంలో కలిశారు.

ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్లో స్పిన్నింగ్ పరిశ్ర మలు ఎదుర్కొ ంటున్న సమస్యలను ప్రభుత్వం నుండి స్పిన్నింగ్ పరిశ్రమలకు రావాల్సిన రాయితీలు ఇంకను విడుదల చేయకపోవడం మంత్రి దృష్టికి తీసుకు వచ్చినట్లు శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ మేజర్ న్యూస్కు తెలియజేశారు. నిడదవోలు నియోజ కవర్గంలోని ప్రధాన స్పిన్నింగ్ పరిశ్రమలు రవళి స్పిన్నర్స్, ఎస్విఆర్ స్పిన్నర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకుని వచ్చి ఆ సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నిడదవోలు నియోజకవర్గంలోనే వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న రవళి స్పిన్నర్స్, ఎస్విఆర్ స్పిన్నర్స్ పరిశ్రమలు ఉన్నాయని ఆ పరిశ్రమల అధినేత ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ తనను కలిసి స్పిన్నింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసారని ఈ సమస్యలు పరిష్కారానికి అవసరమైన కృషి చేస్తానని మంత్రి దుర్గేశ్ తెలియజేశారు.

# మంతా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలి

**మొదటిపేజి తరువాయి**

29 వరకు జిల్లాలో భారీగా వర్షాలు కురియనున్న దృష్ట్యాజిల్లాయంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. 28వ తేదీ సాయంత్రం కాకినాడ సమీపంలో తీరం దాటి అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది అన్నారు. దీని ప్రభావంతో తీరం దాటే సమయంలో సుమారు గంటకు 90 నుండి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల న్నారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అవసరం మేరకు ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. తుఫాను దృష్ట్యా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సెలవులో ఉన్న డాక్టర్లు సెలవులు రద్దు చేసుకొని రేపటి నుండి విధులకు హాజరు కావాలన్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను, వృద్ధులను గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశించారు. పునరావాస కేంద్రాల వద్ద అత్యవసరమైన మందులు, సిబ్బందిని ఉంచాలన్నారు.విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా జిల్లాలో ఉప విద్యుత్ కేంద్రాల వద్ద ముందస్తుగా జనరేటర్లు, డీజిల్ సిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాల నుండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ గూగుల్ మీట్లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్య నారాయణ,డిఎంహెచ్వో డాక్టర్ జి గీతాబాయ్,ఆర్డబ్ల్యూఎస్ అధికారి శ్రీనివాసరావు, డిపిఓ ఎం.రామ్నాథ్ రెడ్డి,జిల్లా ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాసరావు,సిపిఓ కే.శ్రీనివాసరావు,జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు,జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్కు ముందస్తు జాగ్రత్త చర్యలు

**మొదటిపేజి తరువాయి**

ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలపై పటిష్టమైన ప్రణాళికలు రూపొందిం చుకోవాలన్నారు.జిల్లా,డివిజన్,మండల స్థాయిలలో24గంటలూ పనిచేసేలా కంట్రోల్రూమ్లు ఏర్పాటుచేసి, సిబ్బందిని నియ మించాలన్నారు. కంట్రోల్ రూమ్కు ఫోన్ చేసే ప్రజలకు సహాయం అందించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ప్రసవ సమయానికి దగ్గరగా ఉన్న గర్భిణీలను దగ్గరలోని పిహెచ్సిలకు తరలించాలని, అదేవిధంగాలోతట్టు ప్రాంతాలలోని గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులు,చిన్న పిల్లలు,వయోవృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్న కల్వర్టులు,కాజ్వేలు, వాగులను ప్రజలు దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి, సిబ్బందిని నియమించాలన్నారు. విద్యుత్ ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తూఫాన్ అనంతరం వరద నీరు పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యం త్రాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

– జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

– కంట్రోల్ రూమ్ నెంబర్ 9491041419, టోల్ ఫ్రీ నెంబర్ 18002331077.జిల్లాలో వరద తుఫాన్ ప్రమాదం ముగిసే వరకు అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవలు మంజూరు చేయడం జరగదని, సెలవులో ఉన్నవారికి సెలవు రద్దు చేయడం జరిగిందని,వారువెంటనే విధులకు హాజరు కావాల న్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్,డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, సర్వే శాఖ ఏ డి అన్సారీ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, డిఎంహెచ్ఓ డా. పి .జె. అమృతం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


## చిన్నారుల్లో దృష్టిదోషాలను చిన్నతనంలో గుర్తిస్తే నివారించొచ్చు

**మొదటిపేజి తరువాయి**

విద్యార్థిని, విద్యార్థులు కంటి వైద్య పరీక్షలు, కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం ఎంతో స్పూర్తిదాయకమని అన్నారు.ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు అంటే, మన పిల్లల భవిషత్తే నని అన్నారు. రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సమూల మార్పులు చేపట్టారని అన్నారు. అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గమని విద్య వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు.ముందుగా పాఠశాల ప్రాంగణంలో జాతిపిత గాంధీజీ, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్, పొట్టి శ్రీరాములు,ఈదర సుబ్బమ్మ దేవి విగ్రహాలకు పూలమాలలు వేసి, మంత్రి కొలుసు పార్థసారథి, పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, నగరపాలక కో– ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్.పెదబాబు, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణి శివ ప్రసాదు, ఏపి యాదవ కార్పొరేషన్ డైరెక్టరు పెనుబోయిన మహేష్ కుమార్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.ఏ.యస్.రామ్,సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఏలూరు టీమ్ సభ్యులు మారగాని చంద్రకిరణ్,ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు,పట్టణ ప్రముఖులు,కూటమి నాయకులు,విద్యార్థిని,విద్యార్థులు వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి జూనియర్ కాలేజిలో వ్యాసరచన పోటీలు

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై మౌనిక**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణ పరిధిలో ప్రగతి జూనియర్ కాలేజి నందు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పి జి.బిందుమాధవ్, డిఎస్పి డి.శ్రీహరిరాజుల ఆదేశాల మేరకు, సిఐ విజయ్శంకర్ సూచనలమేరకు ఎస్సై వి.మౌ నిక ఆధ్వర్యంలో విద్యార్థిణిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పలువురు విద్యార్థిణిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

# పోటెత్తిన పారిజాత గిరి ప్రదక్షణ



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : కార్తీక మాసం తొలి శనివారం సందర్భంగా జంగారెడ్డిగూడెంలో శ్రీ గోకుల తిరుమల పారిజాత గిరి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారు విశేషమైన అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు.గిరిప్రదక్షణలో అధిక సంఖ్యలో అయ్యప్ప,గోవింద స్వాములు,భక్తులు కాలినడకన కొండపైకి వచ్చి స్వామివారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు జరిపించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. చిన్నాయగూడెం వాస్తవ్యులు హరే శ్రీరామ గానామృత భజన మండలి వారు ఆలయ కళ్యాణ మండపంలో అచ్చిన దత్తాత్రేయ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ రోజున అన్నదాతలుగా అచ్చిన దత్తాత్రేయ,సత్యవతి దంపతులు వారి కుటుంబ సభ్యులు ఉచిత అన్నప్రసాద దాతలుగా వ్యవహరించారు. వీరిని ఆలయ కార్యనిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమార్ చార్యులు, రిషికేశ్ ఆచార్యులు,కుమార్ చార్యులు,రాఘవాచార్యులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈరోజు ఆలయానికి సుమారు 2లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు.ఈ పూజ కార్యక్రమాల్లో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పేరిచర్ల జగపతి రాజు,రెడ్డి రంగ ప్రసాద్,ఇళ్ల రామ్మోహన రావు,దండు ధనరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాతూరి అంబేద్కర్



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్: మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా టిడిపి సీనియర్ నాయకులు పాతూరి అంబేద్కర్ నియమితులైనట్లు సంఘం రాష్ట్ర న్యాయ సలహాదారులు తొర్లపాటి శ్రీనివాస్ తెలిపారు.మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ సమక్షంలో అంబేద్కర్ ఈ సంఘంలో చేరారన్నారు. ఆయనతోపాటు చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ్రు నాగరాజు,పట్టణ అధ్యక్షులుగా వెంపల రాజు,కార్యదర్శిగా సింగవరపు మనోజ్, నియమితులయ్యారు. వీరిని శనివారం పలువురు మాలమహానాడు కార్యదర్శులు,నాయకులు అభినందించారు.

## గోదత్తత, గోదానం పున ః ప్రారంభం



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: శేషాచల కొండపై నిర్వహిస్తున్న గోశాల యందు ప్రస్తుతం రాష్ట్రం అంతట లంపీ స్కిన్ వ్యాధి తగ్గు ముఖం పట్టినందున నవంబర్ 1వ తేదీ నుండి శ్రీ స్వామివారి గోశాల యందు గోదానవం తీసుకొనుటకు నిబంధనలు కలవు.ఆవులకు రెండు నుండి ఆరు సంవత్సరములలోపు వయసు కలిగి ఉండవలెను. ఆవుల శరీర స్థితి స్కోరు 3,5 కలిగి ఉండాలి మంచి ఆరోగ్యం కలిగి ఉన్న ఆవులనే తీసుకొనబడును.గోశాలకు తీసుకోవచ్చు ఆవులు వాటి దూడలకు గాలికుంటు వ్యాధి, ముద్ద శర్మ వ్యాధి,చూపినవి కాదు అని మండల పశు వైద్యాధికారి వారిచే సర్టిఫై చేయబడిన ధ్రువీకరణ పత్రము తీసుకొనవలెను.పైన నిబంధనలు ప్రకారము గోవులను తీసుకొనబడునన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్‌విఎస్ఎన్ మూర్తి ప్రకటనలో తెలిపారు. భక్తులు గమనించగలరు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




జంగారెడ్డిగూడెం ,మేజర్‌న్యూస్:జంగారెడ్డిగూడెం సి.ఎస్.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ప్రసాద్ బాబు అధ్యక్షతన ద్వితీయ,తృతీయ సంవత్సరపు విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. విశిష్ట అతిథిగా వివి గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల,దుంపగడప ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుజాత విచ్చేశారు.

వీరు ఇరువురు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ఉన్నత వనరులను వినియోగించుకొని ఉన్నత విద్యావంతులు కావాలన్నారు.

మరో ముఖ్య అతిథి పామర్రు డిగ్రీ కళాశాల కామర్స్ లెక్చరర్ పి.మురళి,కళాశాల వైస్‌ప్రిన్సిపల్ బి.శ్రీనివాసర రావు,ఐక్యు ఏపీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.మధు, తదితరులు విద్యార్థులకు పలు సూచనలు,సలహాలు అందించారు.ఈ కార్యక్రమం కళాశాల సాంస్కృతిక విభాగంవారు నిర్వహించారు.

## వాసవి మీడియా రత్న పురస్కార్ అవార్డు అందుకున్న నరసాపురం జర్నలిస్టు




విజయవాడ/నరసాపురం,మేజర్‌న్యూస్: అవార్డు అందుకున్న బాలకృష్ణకు అభినందనల వెల్లువ.నర్సాపురం నియోజకవర్గంలో సాక్షి మీడియా ప్రతినిధిగా సేవలు అందిస్తున్న కోట్ల బాలకృష్ణ వాసవి మీడియా రత్న పురస్కార్ అవార్డు అందుకున్నారు. విజయవాడలో శనివారం జరిగిన కలం యోధుల పురస్కార కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండే రాకేష్ చే అవార్డు అందుకున్నారు.అవార్డు అందుకున్న బాలకృష్ణ కు ఆర్యవైశ్య సంఘ సభ్యులు,వాసవి క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నూలే శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు కు పశ్చిమ గోదావరి జిల్లా నుంచి బాలకృష్ణ ఎంపిక కావడం ఆనంద దాయకం అన్నారు. ఉమ్మడి రాష్ట్రాల నుంచి ఎంపికైన 10 మందిలో సాక్షి మీడియా ప్రతినిధి బాలకృష్ణ ఒకరు కావడం విశేషం అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా మీడియా రంగంలో సేవలందిస్తూ తనదైన శైలిలో వెలుతున్న బాలకృష్ణ కు ప్రెస్ క్లబ్ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా పురస్కారం అందుకున్న బాలకృష్ణ నర్సాపురం పట్టణ ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు అభినందించారు.

## అంతర్జాతీయ మరగుజ్జు దినోత్సవం సందర్భంగా అవగాహన



ఏలూరు,మేజర్‌న్యూస్ : దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ అండ్‌టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు శనివారం ప్రైమరీ హెల్త్ సెంటర్ పోతునూరు నందు అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాని ఏర్పాటు చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు.చిన్నతనపు పెరుగుదల గురించి అవగాహన పెంచడం, మరగుజ్జుతనం ఉన్న వ్యక్తులను ఆదరించడం, వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వివరించారు. సంస్థ కో-ఆర్డినేటర్ డి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మరగుజ్జు ఉద్యమకారుడు,ప్రముఖ అమెరికన్ నటుడు బిల్లీబార్టీ పుట్టినరోజును గౌరవిస్తూ ఈ రోజును అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవంగా ఎంచుకున్నారని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ,జీ.ఎన్.ఎమ్. నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ ఆపరేషన్‌కు రూ.2 లక్షలు ఎల్.వో.సి

**- అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం భగత్ సింగ్ కాలనీ కు చెందిన బ్రెయిన్ ఆపరేషన్ కొరకు ఆర్థిక స్తోమత లేని వ్యక్తి కి శనివారం తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సీఎం సహాయ నిధి నుండి రెండు రూ 2 లక్షల రూపాయల ఎల్ ఓ సి ను అందించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అడిగిన వెంటనే సహాయం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

### బస్సు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరం : ఎమ్మెల్యే

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదానికి గురై 20 మంది దుర్మరణం చెందటం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మృతుల అ కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని తాను ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో నాగ దేవతకు పూజలు



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: కార్తీక శుద్ధ చతుర్దశి నాడు హిందువులు వేడుకగా నాగుల చవితి పండుగను నిర్వహిస్తారు. ప్రకృతి జంతువుల పట్ల గౌరవ సూచికంగా ఈ వేడుకను నిర్వహించడం సాంప్రదాయం. మహిళలు వేకువ జామునే స్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించి పూజలు నిర్వహించుకున్నారు.కుటుంబ సమేతంగా దగ్గరలో ఉన్న పుట్ట వద్దకు చేరుకొని పుట్ట పరిసరాలను శుభ్రం చేసి పసుపు,కుంకుమ, బియ్యం నూకలు,పువ్వులు,వేసి దీపాలను వెలిగించి చలివిడి, వడపప్పు, నువ్వులు ఉండలు,ఆవుపాలతో పుట్టలో వేశారు.పిల్లలు టపాసులను కాల్చారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి అభిషేకాలు నిర్వహించుకున్నారు.

# గంజాయి వినియోగం అనే మాట ఎక్కడ వినిపించకూడదు





**– యువత, విద్యార్థులు మత్తు ఆకర్షణకులోను కాకుండా చూసే బాధ్యత ఎక్సైజ్ దే**

**– మద్యం షాపులు, బార్లు వద్ద నూరు శాతం ప్లాస్టిక్ నిషేధం అమలు జరిగాలి**

**భీమవరంమేజర్‌న్యూస్:** యువత, విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు లోబడకుండా చూసే ప్రధాన బాధ్యతను ఎక్సైజ్ అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సురక్ష యాప్ వినియోగం, ప్లాస్టిక్ నిషేధం, గంజాయి ఇతర మత్తు పదార్థాల తనిఖీలు,ఎక్సైజ్ శాఖ ప్రగతి తదితర అంశాలపై ఎక్సైజ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాజు మాట్లాడుతూ కల్తీ అక్రమ మద్యాన్ని పూర్తిగా నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు సురక్ష యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, వినియోగదారులు సురక్ష యాప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినియోగదారుడు సురక్ష యాప్ ద్వారా బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే నోటిలకు సంబంధించిన తయారీ, బ్యాచ్ నెంబర్ తదితర వివరాలన్నీ తెలుసు కోవచ్చు అన్న.కలెక్టర్ స్వయంగా బాటిల్‌పై క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి బాటిల్ మీదవివరాలను,స్కానింగ్ వివరాలను సరిపోల్చి పరిశీలించారు. జిల్లాలో గంజాయి వినియోగం అనే మాటే వినిపించ కూడదని, ఉక్కు పాదం మోపాలని ఎక్సైజ్అధికారులను గట్టిగా హెచ్చరించారు. జిల్లాలో 2025 జనవరి నుండి అక్టోబర్ 24,2025 వరకు 442 అక్రమ మద్యం కేసులను నమోదు చేసి 442 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరి వద్ద 616.39 లీటర్ల మద్యాన్ని,13 లీటర్ల బీరును స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సుంకం చెల్లించని మద్యం పైన కూడా దృష్టి సారించాలన్నారు. జిల్లా ఆబ్కారీ సహాయ కమిషనర్ ,ఇన్చార్జి జిల్లా మధ్య నిషేధం,ఆబ్కారీ అధికారి కెవిఎన్ ప్రభు కుమార్ మాట్లాడారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా ఆబ్కారీ సహాయ కమిషనర్ ,ఇన్చార్జి జిల్లా మధ్య నిషేధం,ఆబ్కారీ అధికారి కెవిఎన్ ప్రభు కుమార్,సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి ప్రసాద్ రెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ సిఐ కళ్యాణ్‌చక్రవర్తి,ఎస్.హెచ్.ఓలు కె.బల రామ రాజు,ఎం.శ్రీనివాసరావు, స్వరాజ్యలక్ష్మి, ఎస్.రాంబాబు, మణికంఠ రెడ్డి, ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలరాజు చొరవతో సమస్య పరిష్కారం



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** ఏళ్ల తరబడి అధికారులు చుట్టూ ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరిగాము అయినప్పటికీ తమ సమస్య పరిష్కారం కాలేదు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకిసమస్య చెప్పామువెంటనే పరిష్కరించారంటు ఇప్పలపాడు గ్రామస్తులు బుట్టాయిగూడెంలోని అరుంధతి కాలనీ వాసులు ఎమ్మెల్యే బాలరాజుకికృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని ఇటీవలే ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అరుంధతి పేట,ఇప్పలపాడు గ్రామాలలో పర్యటించి నప్పుడు స్థానిక ప్రజలు గ్రామాలల్లో విద్యుత్తు లైన్లు చాలా క్రిందుగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికితీసుకువచ్చారు. గతంలో అధికారులకు ప్రజాప్రతినిధులకు చెప్పిన పట్టించుకోలేదనిఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల ఆవేదనకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాలరాజు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు తక్షణమే లైన్లను సరిచేయడంతో ప్రమాదాలను నివారించవచ్చని గ్రామస్తులు పేర్కొన్నారు. తమ సమస్య వెంటనే పరిష్కరించి నందుకు ఆయా గ్రామస్తులుహర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బాలరాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# టెట్‌పై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలి

**– రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీటీఎఫ్ డిమాండ్**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నిబంధనను అమలు చేయడం తగదని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్ – 1938) పశ్చిమ గోదావరి జిల్లా నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి రమణ,జిల్లాఉపాధ్యక్షులు హరికృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీవల్లి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సమగ్రంగా సమీక్షించకుండానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ జారీ చేసిందని, దీని వల్ల ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తీవ్రఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఎవరికీ వర్తిస్తాయి, కేంద్ర ప్రభుత్వ ఆలోచన ఏమిటి అనే అంశాలను పరిగణలోకి తీసుకోకుండా, ఇతర రాష్ట్రాల మాదిరిగా ప్రభుత్వం కూడా నోటిఫికేషన్ ఇవ్వడం శోచనీయమని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు చేసినట్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. 20 నుంచి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులు ఈ వయస్సులో టెట్‌ఉత్తీర్ణత సాధించాల్సిన పరిస్థితి ఒత్తిడికి గురి చేస్తోందని, ఇది అన్యాయమని పేర్కొన్నారు. బీఈడీ, డీఈడీ అర్హతలతో డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు తిరిగి టెట్ ఉత్తీర్ణత నిబంధన విధించడం సరికాదన్నారు. విద్యా హక్కు చట్టం అమల్లోకి రాకముందే నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ వర్తింపజేయడం తగదని, విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు అంశంపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని ప్రభుత్వాన్ని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు.

## వైసీపీ నుండి జనసేనలో చేరిన ఎల్బీచర్ల సర్పంచ్



**నరసాపురంరూరల ్,మేజర్‌న్యూస్:** స్థానికజనసేనపార్టీ కార్యాలయంలో మండలంలోని ఎల్.బి.చర్ల గ్రామ సర్పంచ్ గుబ్బల యమున భానుమూర్తి,సంగాని వడ్డీకాసులు,బొడ్డు అశోక్ కుమార్, జల్లి సురేష్ వారి అనుచరులతో సహా సుమారు 100 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి,జనసేన పార్టీలో చేరారు. శనివారం ఈ కార్యక్రమం జరిగింది. జనసేన సిద్ధాంతాలు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు,ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నాయకత్వంకు ఆకర్షితులై వారు జనసేనలో చేరినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా బొమ్మిడి నాయకర్ నూతనంగా చేరిన కార్యకర్తలకు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ జనసేన పార్టీపై ప్రజల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది. నరసాపురం నియోజకవర్గంలో జనసేన బలం మరింతగా విస్తరిస్తోంది. ఇది ప్రజల మార్పు పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నీటిసంఘాల ఉపాధ్యక్షులు గుబ్బల మార్రాజు,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, మొగల్తూరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు నిప్పులేటి తారక రామారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ దేశినీడి గంగాధర్, ఎక్స్ ఎంపీపీ వాతాడి కనకరాజు, కటకం శెట్టి సంజీవరావు బందెల రవీంద్ర, ఇంటి మురళి, రేవు అచ్చియ్య, జనసేన నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమడోలు గ్రంథాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**– ఎమ్మెల్యే ధర్మరాజుకి అభివృద్ధి కమిటీ వినతి**



**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** భీమడోలు నూతన గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజుని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. భీమడోలుశాఖ గ్రంథాలయ భవనం నిర్మాణానికి నిధుల మంజూరు చెయ్యాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వినతి పత్రాన్ని పరిశీలించారు. గ్రంథాలయ భవన నిర్మాణ అభివృద్ధికి కృషి చేస్తానని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజును అభివృద్ధి కమిటి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రంథాలయ పాలకుడు కేశ్రీనివాస్ పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని పరిశీలించిన న్యాయమూర్తి గంగరాజు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఉన్నత న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండలం లోని సీతారాంపురం గ్రామంలో ఉన్న మిషన్ ఆఫ్ హెూప్ బాలుర వసతి గృహాన్ని నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు పరిశీలించారు. శనివారం హాస్టల్ పరిసరాలు,వంటగది,బాలురు నిద్రిస్తున్న గదులను తనిఖీ చేశారు. హాస్టల్‌బాలురను, ఆహారపదార్థాలు, ఆరోగ్యం, యాజ మాన్యం అందిస్తున్న సదుపాయాలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సర్కిల్‌ఇన్స్పెక్టర్ బిదుర్గా ప్రసాద్, న్యాయవాదులు సూర్య ప్రకాశరావు,దానయ్య నాయుడు, ఫణికర్, ఎస్.ఐ నాగలక్ష్మి, కోర్టు లైజన్ సూర్య భాస్కరరావు హాస్టల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అవగాహన పెరగాలి - ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు





**– ఏలూరు ఆసుపత్రిలో మెరుగైన సేవలకు కృషి : ఎంపీ మహేష్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆరోగ్యమే మహాభాగ్యం అని, పిల్లలు, పెద్దల్లో కూడా ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని కోరారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అను హాస్పిటల్స్ సహకారంతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత కార్డియాలజీ, యూరాలజీ వైద్య సేవలను ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలున్న ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకోవాలి, ఆరోగ్యంపై అవగాహన ఏర్పరచుకోవాలని కోరారు.

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగైన సేవలకు, ఆసుపత్రి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమౌతుందని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజలను కోరారు.

# కేతవరం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని కేతవరం గ్రామంలో ప్రజలు గత కొంతకాలంగా అతిసార వ్యాధితో భయభ్రాంతులకు గురవుతున్నారని గ్రామ ప్రజలు ఆరోగ్య పరిరక్షణకు,వ్యాధి నివారణకు,చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం టిడిపి నాయకులు గరికిపాటి రాజు, కవులూరి సత్తిరాజు,కారిశెట్టి రంగా ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ గ్రామంలో ఒకపక్క మొదలైన ఈ వ్యాధి క్రమంగా గ్రామం నలుమూలల విస్తరించి అందరికీ వ్యాప్తి చెందుతోందని వివరించారు. ఈ వ్యాధి సోకిన వారికి అతిగా విరోచనాలు కావటంతో హాస్పటల్లో వైద్యం అందిస్తూ ఉండగానే కిడ్నీలు పనిచేయటం ఆగిపోవడం వంటి లక్షణాల వలన హాస్పటల్లోనే చనిపోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ వ్యాధితో ఈ గ్రామంలో ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు చనిపోవడం జరిగిందని తెలిపారు.చాలామందికి వైద్యం అందించగా కోలుకుంటున్నార ని, మరికొందరు హాస్పటల్లో వైద్యం పొందుతున్నారని, గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారని వివరించారు. ఇది ఇలా ఉండగా అసలు ఈ వ్యాధి ఎందుకు సోకింది ఎలా వ్యాప్తి చెందుతుందో ఎవరికి అంత పట్టడం లేదని,ఆవేదన వ్యక్తం చేశారు.వైద్య విభాగం వారు ఇంటింటికి తిరిగి మందులు,ఓఆర్ఎస్‌ను అందజేస్తూ



పరిస్థితిని నివారించేందుకు ప్రయత్నాలు చేస్తున్న లాభం కనిపించడం లేదని తెలిపారు.రోజురోజుకీ కొత్త కేసులు నమోదు అవుతున్నాయన్నారు. శనివారం భారతీయ కిసాన్ సంఘం సభ్యులు గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు వ్యాధి నివారించడానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశామని వారు మీడియాకు తెలిపారు.

# సిఎఎ కింద రిజిస్టర్ కాని చెరువుల యాజమాన్యంపై చర్యలు





**భీమవరంమేజర్ న్యూస్:** ఉప్పునీటి ఆక్వా సాగు చెరువులు తప్పనిసరిగా సిఎఎ కింద రిజిస్టర్ కావాలి, రిజిస్టర్ కాని చెరువులకు చట్టబద్ధత ఉండని కారణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.శనివారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ (సిఎఎ) రిజిస్ట్రేషన్ కు చేపట్టవలసిన చర్యలపై జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సిఎఎ మార్గదర్శకాలను అనుసరించి మాత్రమే బ్రాకిష్ ఆక్వాసాగు నిర్వహించాలని, నిబంధనలను పాటించిన వారి సాగుకు గుర్తింపు నమోదు చేయకపోవడంతో పాటు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సిఎఎ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 2005లో అమల్లోకి తీసుకొచ్చిందన్నారు.జిల్లాలోని నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, భీమవరం రూరల్ మండలాల్లో 17 వేల 100 ఎకరాలలో బ్రాకిష్ ఆక్వా సాగు జరుగుచున్నదని, 2005 నుండి 1,880 మంది మాత్రమే సిఎఎరిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ కాల పరిమితి ఐదు సంవత్సరాలు ఉంటుందని,ఆ తర్వాత ఎవరూ రెన్యువల్ చేయించుకోకపోవడంతో ప్రస్తుతం సుమారు 100 మంది మాత్రమే యాక్టివ్ గా ఉన్నారని తెలిపారు.


అమెరికా నిబంధనలకు అనుగుణంగా 2026 జూన్ నాటికి అన్ని ఫార్మ్లు సిఎఎ పరిధిలో నమోదు కావాలని, అప్పటికీ నమోదు కాని వాటిపై చర్యలుఉంటాయని హెచ్చరించారు. సిఎఎ రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవడానికి రైతులకు సౌలభ్యంగా ఉండేందుకు మొగల్తూరు, నరసాపురం మండలాల్లోని 40 మంది నిరుద్యోగ యువతను ఎంపిక చేసే శిక్షణ కూడా ఇప్పించడం జరిగిందని, మీరు రైతుల వద్ద సంబంధిత పత్రాలను సేకరించి సిఎఎ రిజిస్ట్రేషన్ లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి.సురేష్,భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, నరసాపురం ఆర్‌డిఓ దాసిరాజు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ఎన్ రాజు,ఎం ప్రసాద్,అగ్రికల్చర్ఏడిఏలు శ్రీనివాస్,ప్రసాద్, ఇరిగేషన్ సబ్‌డివిజన్ డీఈలు సిహెచ్. వెంకట నారాయణ, పిఎన్‌వివిఎస్ మూర్తి,భీమవరం, నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల తహాసిల్దారులు, ఎంపిడివోలు, ఎఫ్‌డివోలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తును సమన్వయంతో ఎదుర్కోవాలి : విప్ బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** రైతులు, ప్రజలు, అధికారులు అందరూ కలిసికట్టుగా తుఫాను వంటి విపత్కర పరిస్థితులను సమన్వయంతో ఎదురుకోవాలని రాష్ట్ర విప్,బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో అధికారులతో నియోజకవర్గ సమీక్ష సమావేశం పాల్గొన్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధిపై రెవిన్యూ ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ అగ్రికల్చర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోత సమయంలో ప్రకృతి విపత్తులు సంభవిస్తే నష్టాల ఊబిలో కూలికి పోతారని తక్షణం పొలంలోని నీటిని బయటికి పంపివేయాలని కోరారు. ప్రస్తుత సమయంలో కురవబోయే వర్షాలు మరింత నష్టాన్ని కలిగించే విధంగా ఉన్నాయన్న ప్రభుత్వ నిబంధనలను అధికారులు సమిష్టిగా ఎదుర్కోవాలని అన్నారు. ఈ సమయంలో అధికారులు ఎవరూ సెలవులు లేకుండా నిర్విరామంగా పనిచేయాలని కోరారు.

## అల్పపీడనం,అధిక వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలి : ఆర్డిఓ దాసిరాజు



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్:** రాష్ట్ర వాతావరణశాఖ సూచనల మేరకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా బలపడనున్న నేపధ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ దాసిరాజు అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఐదు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఎవరు నివాసాలు ఉండవద్దని ఆయన కోరారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం సోమవారంకు తుపానుగా బలపడనుం డటంతో నర్సాపురం నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో దాసిరాజు అన్నారు. రాష్ట్రానికి రేపుభారీ, ఎల్లుండి అతిభారీ, సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్ష సూచన ఉండవచ్చునని ఆయన అన్నారు. నియోజవర్గంలో,ముఖ్యంగా తీర ప్రాంతగ్రామాల్లో అధికారులను అప్రమత్తం చేశామని, మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్ళవద్దని ఆర్డీవో కోరారు. వర్షం వచ్చే సమయంలో ప్రజలు ఎవరో బయటకు వెళ్ళొద్దని, చెట్ల కింద, కరెంటు స్తంభాలదగ్గరకు వెళ్ళకూడదు అన్నారు. అత్యవసరమైన పనులు ఉంటే తప్ప వర్షం కురిసేటప్పుడు బయటకు రావద్దని సూచించారు.తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రజలకు తెలియజేయాలి శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

## మద్దిలో సప్తాహ మహోత్సవములు



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్:** మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో కార్తీక మాసం శనివారం సప్తాహ మహోత్సవములు 2వ రోజు సందర్భంగా పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ముఖ మండపం నందు పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు,వేద పండితులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వామివారి ఆలయంకు వివిధ సేవల రూపేణా రూ.1,15,450లు సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్,కార్యనిర్వాహణ అధికారిణి ఆర్.వి.చందన తెలిపారు. నిత్య అన్నదాన సత్రంలో సుమారు 10,50 మంది భక్తులకు అన్నదానం జరిగింది.

# స్వర్ణాంధ్ర కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు




**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** డ్రగ్ రహిత భారతదేశం కోసం నల్సా రూపొందించిన డాన్(డ్రగ్ అవేర్నెస్ వెల్నెస్ నావిగేషన్) పథకం 2025 పై విద్యార్థులకు అవగాహన కల్పించుటకు నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు,స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.

శనివారం జరిగినఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఒక్కసారి డ్రగ్ కేసులో గానీ,ర్యాగింగ్ కేసులో గానీ రిజిస్టర్ అయితే ప్రభుత్వ ఉద్యోగానికి, విదేశీ విద్యకు అనర్హులు అవుతారు కాబట్టి విద్యార్థులు చదువు పై శ్రద్ధ వహించి కలలు కని వాటిని సాకారం చేసుకొనేందుకు పట్టుదలతో కృషి చేసినట్లయితే,తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన వారవుతారన్నారు. సెలవు దినాల్లో తల్లిదండ్రులకు సహాయ కారులుగా ఉండాలిగానీ చెడు సహవాసాలకు ,చెడు అలవాట్లకు కేటాయించ కూడదు.నేడు సోషల్ మీడియా ప్రభావం వల్ల చాలా మంది విద్యార్థులు సైబర్ నేరాలకు గురై మానసిక ఒత్తిళ్లకు,బలవన్మరణాలకు పాల్పడుతు న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేవీ సత్యనారా యణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి,వైస్ ప్రిన్సిపాల్ డా గోపి చంద్ , బార్ అసోసియేషన్ కార్యదర్శి వి. సూర్య ప్రకాశరావు, న్యాయవాదులు దానయ్యనాయుడు, ఫణికర్, వెంకటేశ్వరరావు, సి. ఐ దుర్గా ప్రసాద్, మొగల్తూరు ఎస్. ఐ. నాగలక్ష్మి, లైజన్ సూర్య భాస్కర్, సైకాలజిస్ట్ జేసు ప్రసాద్ బాబు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై విస్తృత తనిఖీలు




**పెదపాడు,మేజర్ న్యూస్:** కర్నూలు వద్ద జరిగిన ట్రావెల్ బస్సు ప్రమాదం నేపథ్యములో రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వాహన తనిఖీ అధికారులు ప్రైవేట్ కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై విస్తృతం స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగా జిల్లాలో శుక్రవారం రాత్రి కలపర్రు టోల్గేట్,జంగారెడ్డిగూడెం పట్టణములో ఆర్టీవోలు ఎస్.బి.శేఖర్, ఎస్.ఎస్. రంగనాయకులు పర్యవేక్షణ లోని మోటార్ వాహనాల తనిఖీ అధికారుల ప్రత్యేక బృందాలు ప్రైవేట్ కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ శనివారం తెలియచేశారు. ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై 55 కేసులు నమోదు చేసి 2.80 లక్షల రూపాయలను జరిమానా విధించామన్నారు, ఇందులో 3 బస్సులను సీజ్ చేసినట్లు కరీమ్ తెలిపారు. ఇతర జిల్లాల కంటే ఏలూరు జిల్లాలోనే అత్యధికంగా కేసులు నమోదు చేశామన్నారు. సరైన ధ్రువపత్రాలు చూపని, అత్యవసర ద్వారం, అగ్నిమాపక పరికరాలు, ప్యాసింజర్ లిస్టు లేని మరియు తదితర ఉల్లంఘనలపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ ప్రత్యేక తనిఖీలు ప్రతి రోజూ కొనసాగుతాయని డీటీసీ కరీమ్ తెలిపారు.

## నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలి

**– యుద్ధ ప్రాతిపదికన రోడ్లు మరమ్మత్తులు చేయాలి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, పాడైపోయిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల వలన వివిధ పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు చాలాచోట్ల రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని,వాటిని వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని, వీలుపడనిచోట్ల కొత్త రోడ్లు వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఏలూరు నుండి పెదపాడుకు వెళ్లే రోడ్డు,ఏలూరు నుండి జంగారెడ్డిగూడెంకి వెళ్లే రోడ్డు, ఏలూరు నుండి చింతలపూడికి వెళ్లే రోడ్డు,చింతలపూడి నుండి టీ.నర్సాపురంకు వెళ్లేరోడ్డు,జీలుగుమిల్లి నుండి మక్కినవారి గూడెంకు వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా పాడైపోయాయని,ఈ రోడ్ల వలన ప్రయాణం చేసేవారు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. శిథిలావస్థకు వచ్చిన వంతెనలు, కల్వర్టులు తిరిగి నిర్మించాలని, రోడ్ల వలన ప్రజలు ఎదుర్కొంటున్నారు రవాణా ఇబ్బందులను తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీగా ప్రజలను సమీకరించి ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మొంథా తుఫాన్' సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లాలో 'మొంథా తుఫాన్' సమర్ధవంతంగా ఎదుర్కొనే ందుకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌కు తెలిపారు. మొంథా తుఫాన్ అప్రమత్తతపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ 'మొంథా తుఫాన్' కారణంగా తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో అధికార యం త్రాంగం పూర్తి అప్రమత్తతో ఉండాలని, ఎటువంటి



ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా అధికారులను అప్రమత్తం చేశామన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని,మండల, గ్రామ స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు.ఈనెల 30వ తేదీ వరకు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతో ఉండేలా చర్యలు తీసుకున్నా మన్నారు.

## డ్రైవర్ పై దాడి ఘటనలో నిరసన



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** ఈ నెల 23వ తేదీ తాడేపల్లిగూడెం నుండి రాజమండ్రి వెళుతున్న ఆర్టీసీ బస్ డ్రైవర్ పై దాడికి తెగబడ్డ డి ముప్పవరం మాజీ ఉపసర్పంచ్ మద్దాల యేసు. డి ముప్పవరం వద్ద ఆగిన బస్సులోకి చొరబడ్డ మాజీ ఉపసర్పంచ్ మద్దాల యేసు అకారణంగా డ్రైవర్ పై చేయి చేసుకుంటూ దుర్భాషలాడాడని అంతేగాకుండా డ్రైవర్ చరి చేయి విరగడానికి కారకుడు అయ్యాడు అంటూ నేడు తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు నిరసన తెలియజేశారు. ప్రస్తుతం పొందుతున్న డ్రైవర్ కి ఆర్థిక సహాయం చేయాలని, దోషులను వెంటనే శిక్షించాలని, పలువురు డ్రైవర్లు నరసన్న తెలియజేశారు.

## నిత్య అన్నదాన ట్రస్ట్‌కు రూ.1లక్ష 11వేల111లు విరాళం



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: శ్రీ ఒక్కుళ మాత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు పూళ్ళ గ్రామానికి చెందిన సనపల రాంబాబు దంపతులు రూ1లక్ష 11వేల111లు విరాళాన్ని ఆలయ సిబ్బందికి అందిం చారు.దాతకు ఆలయ ఏఇఓ నటరాజారావు విరాళ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వాసుపత్రి పొరుగు సేవల ఉద్యోగిపై చర్యలు : డిసిహెచ్ఎస్

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో పొరుగు సేవలో ఉద్యోగి నేషధ్ పై చర్యలు తీసుకున్నామని డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ సతీష్ తెలిపారు. ప్రాంతీయ ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉన్న నౌషద్‌ను పని సర్దుబాటులో భాగంగా బుట్టాయిగూడెం పి.హెచ్.సికి మార్చినట్లు తెలిపారు.ప్రాంతీయ ఆసుపత్రిలో జరుగుతున్న అవినీతిపై మీడియాలో కథనాలు రావడంతో ఆయన స్పందించారు. దీనిపై నూజివీడు ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీనివాస్ ను విచారణ అధికారిగా నియమించగా ఆయన విచారణ చేసి నివేదికను డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ సతీష్‌కు అందించడంతో నౌషద్ పై బదిలీ వేటు పడింది. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ చైర్మన్‌గా ఉన్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కూడా నేషద్ పై ఫిర్యాదు చేసింది.ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న నౌషద్ ను బదిలీలో చర్యలు చేపట్టారు.

## పేకాట స్థావరంపై దాడి : ముగ్గురు అరెస్ట్



ఉంగుటూరు,మేజర్ న్యూస్ :ఉంగుటూరు మండలం రాచూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై శనివారం చేబ్రోలు పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.5400లు నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకు న్నారు. కేస్ నమోదు చేసినట్లు చేబ్రోలు ఎస్సై సూర్య భగవాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో కోడిపందాలు పేకాట ఆడితే సహించేది లేదని హెచ్చరించారు.

# కలేకూరి కవిత్వం అజరామం



**– దళిత నేతలు, అభ్యుదయవాదులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి**

**ఏలూరు, మేజర్ న్యూస్:** స్థానిక లేడీస్ క్లబ్ నందు సినీ గేయ రచయిత,మహాకవి, ఉద్యమకారుడు కలేకూ రి ప్రసాద్ (యువక) జయంతి కార్యక్రమాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ కలేకూరి ప్రసాద్ సామాజిక స్పృహతో ఉద్యమాలలో పాల్గొని ప్రజలను చైతన్య పరిచినటువంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా కమ్యూనిస్టు భావాలతో, అంబేద్కర్ ఆలోచనతో ప్రజల్ని రాజ్యాధికారందిశకు మళ్లించే ప్రయత్నాలు చేశారన్నారు. స్త్రీని కట్నం విషయంలో అణిచివేసే ధోరణిలో ఈ సమాజం ఉందని గ్రహించి 'కర్మభూమిలో పూసిన ఓ పువ్వా' అనే పాటను రాసి ప్రజల్ని కలేకూరి ప్రసాద్ చైతన్య పరిచాడని పేర్కొన్నారు. అలాగే తంగిరాల సోనీ మాట్లాడుతూ చిన్ననాటి నుండే సమాజం పట్ల ఉద్యమాన్ని అలవర్చుకుని మేధావులతో పరిచయలు ఏ ర్పరచుకుని ఈ దేశంలో ఉన్న అసమానత్వాన్ని సమానత్వం వైపు తీసుకెళ్లాలని దృక్పథంతో దర్బన్లో జరిగిన మీటింగ్ లో కలే కూరి పాల్గొన్నారని వివరించారు.డాక్టర్ ఎన్ ఎ డి పాల్, డాక్టర్ అలుగు ఆనంద్ శేఖర్ మాట్లాడుతూ ఇంగ్లీష్ లో ఉన్నటువంటి రచనలను తెలుగులో తర్జుమా చేసే టాలెంట్ కలేకూరి ప్రసాద్‌కు ఉన్నదని, ఆయన ఆశయం,ఆలోచనలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన ఆవశ్యత ఉన్నది అన్నారు.పేరూరు మురళి మాట్లాడుతూ సాహిత్యం పట్ల కలేకూరి ప్రసాద్ కి ఎంతో ఆసక్తి కలిగి ఉండేవాడని, ఇద్దరం కలిసి ఉండేటప్పుడు నాకు అర్థమైంది అని అన్నారు ముందుగా ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొరబండ బాబురావు, నేతల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ కె. బాల శౌరి పాము మాన్సింగ్ నాగేంద్ర, మురళి, విజయ్, కిరణ్,సునీల్ దిలీప్,సురేష్ సత్తిబాబు, డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు, బొంత శ్యామ్ రవి ప్రకాష్, పెరియార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు పరిశీలించిన ఎమ్మెల్యే,ఎంపి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక వన్ టౌన్ 1,2 డివిజన్లో పరిధిలో నల్లదిబ రోడ్డు , సాయి నగర్ ఏరియాలోని రోడ్లను పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్, శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ అమరావతి అశోక్, టిడిపి నాయకులు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్ జున్నూరి కనక నరసింహారావు, డివిజన్ ఇంచార్జ్ లు తీయాల రవి ప్రసాద్, నాగులపల్లి గంగాధర్ రావు, డివిజన్, కో ఇన్చార్జులు గరికపూడి చంటి,లంకలపల్లి సతీష్, ప్రెసిడెంట్ సంకబత్తుల సతీష్,సంక బత్తుల నాగరాజు, స్థానిక టిడిపి నాయకులు అనిల్, నడగాని సురేష్, మేకల సీతారామయ్య,బావి శెట్టి నందకుమార్, దర్రు గోవిందు, కిల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

### పెదవేగి,పెదపాడు,దెందులూరు పరిధిలో

## సెక్షన్ 30 అమలు

**నూజివీడు,మేజర్ న్యూస్:** సబ్-డివిజన్ పెదవేగి, పెదపాడు ,దెందులూరు పోలీసు స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఏ విధమైన అంశములపై సమావేశములు, సామూహిక నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, రాస్తా రోకోలు చేపట్టుటకు సంబంధిత అధికారులు వద్ద నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి.ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా సమావేశములు, సామూహిక నిరసన కార్యక్రమాలు చేపట్టుట, గుంపులు, సమూహములుగా ఏర్పడి శాంతి భద్రతలకు విఘాతం కల్గించువారిపై చట్టరీత్యా కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని పోలీసులు తెలిపారు.

కనుక పెదవేగి, పెదపాడు,దెందులూరు పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రజలు ఎవరూ కూడా ఎటువంటి సామూహిక సమావేశములు, నిరసన కార్యక్రమంలు చేపట్టరాదు అని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ప్రజలు హాజరు కాకూడదని,పోలీసులు హెచ్చరించారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు - అన్నదాతలలో ఆందోళన





### – వర్జీనియా పొగాకు నారుమడులు, వేరుశనగ వరి పంటలకు నష్టం

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ఇటీవల కురుస్తున్న అధిక వర్షాలకు మండలంలోని పొగాకు నారుమడులు వేరుశనగ వరి పంటలు దెబ్బతిని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరి పంట చాలా చోట్ల నీటమునగడం చాపల నేలపై పడడం వలన పంట దెబ్బ తిన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికే వర్జీనియా పొగాకు నారుమడులు దెబ్బతిని లక్షల రూపాయలు నష్టపోయా మని రైతులు ఆందోళన చెందుతున్నారు. వేరుశనగ పంటలకు తెగుళ్లు చోకుతున్నాయని దిగుబడి వచ్చే అవకాశం కనిపించడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్జీనియా పొగాకు నారు దెబ్బతినడంతో ఈఏడాది పొగాకు తోటలు వేయడానికి సమయం దాటిపోతుందని రైతులు నిరాశ చెందుతున్నారు. కాలం అనుకూలంగా లేకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## దాతల సహకారంతో బిక్ష ఏర్పాటు

**టి.నర్సాపురం, మేజర్‌న్యూస్ :** శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్ర ప్రాంగణంలో 24 వ రోజు శనివారం మాల ధరించిన భక్తులకు అన్న ప్రసాదం టి నర్సాపురం మండలం జగ్గవరం గ్రామస్తులు లింగారెడ్డి ధర్మారావు.ముచ్యావతి,కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసం కావడంతో కాశీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారని, మాల ధరించి దీక్ష చేపట్టిన స్వాములతో పాటు వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని సాయంకాల సమయంలో కాశీ విశ్వేశ్వర స్వామి వారి ప్రాంగణంలో నిర్వహించే ఆకాశ దీపోత్సవం తిలకించటానికి అధిక సంఖ్యలో మహిళ భక్తులు హాజరవుతున్నారని తెలిపారు. అన్న ప్రసాద వితరణకు దాతలు ఎవరైనా ఉంటే ముందుగా కమిటీ వారిని సంప్రదించి పేరు, గోత్రములు వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

## నేడు కె-9 ఆధ్వర్యంలో నిమ్మలగూడెంలో మెగా మెడికల్ క్యాంపు

**– అధ్యక్ష కార్యదర్సులు శ్రీనివాస్,కృష్ణం రాజు వెల్లడి**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం రూరల్ మండలం లోని నిమ్మల గూడెం గ్రామం లో ఆదివారం కె 9కాపు సంక్షేమ సంఘం ఏర్పాటు చేసినమెగా మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కె9 అధ్యక్ష కార్యదర్సులు తొమ్మిదేళ్ల శ్రీనివాస్, శీలం కృష్ణం రాజు కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో కె 9నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా గత నెలలో కొయ్యలగూడెం మండలం రామానూజపురం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు కు మంచి స్పందన వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 350 మంది కి ప్రముఖ వైద్యుడు డా. దుట్టా శివశంకర్ రావు నేతృత్వం లో వైద్య బృందం పరీక్షలు జరిపి మందులు ఇచ్చారని వారు వివరించారు. నిమ్మల గూడెం లోకూడా అదేవిధంగా డా. శివశంకర్ వారి టీమ్ ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పరీక్షలు చేసి అవసరం అయిన వారికీ ఉచితం గా మందులు ఇస్తారని పేర్కొన్నారు.సమీపంలో నిగ్రామాల వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్, కృష్ణంరాజు విజ్ఞప్తి చేశారు.

## తూఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఇరగవరం మేజర్ న్యూస్ :** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షల కారణంగా బంగాళాఖతంలో అల్పాపీడనం బలపడి తీవ్ర వాయుగుండంగా మారిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు. దీని ప్రభావంతో తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసరించి మండల ప్రత్యేకధికారి వి.వి.నాగ రాజారావు ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.దీనికి మారుగైన సమాచారం, అవసరమైన సహాయం కోసం మండలంలోని వివిధ శాఖల అధికారులను నియమించినట్లు చెప్పారు.హెల్ప్ లైన్ అధికారుల వివరాలు, ఫోన్ నంబర్లు సంబంధిత మండల,సచివాలయంలో పొందు పార్చినట్లు చెప్పారు. ఈ వర్షభావంతో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.

## లారీ ఢీకొని మహిళ మృతి

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండలంలోని అడవినెక్కలంలో శనివారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో నున్న గ్రామానికి చెందిన దేవశెట్టి ప్రమీలదేవి (60) అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల వివరాల మేరకు. నెక్కలం అడ్డరోడ్డులోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని భార్యాభర్తలు ఇంటికి బైక్‌పై వెళ్తున్నారు. వెనుక నుండి వచ్చిన ఓ లారీ వారిని ఢీకొంది. ఈ ఘటనలో ప్రమీల దేవి మృతి చెందింది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ జన్మదిన వేడుకలు





**– పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న కూటమి నేతలు,అభిమానులు**

**తణుకు,మేజర్ న్యూస్ :** తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలను శనివారం తణుకు నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో ఈ వేడుకలను ఘనంగా ప్రారంభించారు తొలుత పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంతో పాటు వెంకటేశ్వర స్వామి, కేశవ స్వామి,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తణుకు రెడ్ క్రాస్ భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు కూటమి నాయకులు, అభిమానులు రక్తదానం చేశారు. తణుకు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న క్యాంటీన్ ద్వారా భోజనాన్ని ఉచితంగా అందజేశారు. అనంతరం సంధ్యా జ్యోతి వృద్ధాశ్రమంతో పాటు మానేపల్లి నారాయణమూర్తి వృద్ధ జనాశ్రమంలో వృద్ధులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విప్ నాయకర్, 'దేశం' ఇన్చార్జ్ రామరాజులను కలిసిన సర్పంచ్,సొసైటీ చైర్మన్





**నరసాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లవరం గ్రామ సర్పంచ్ సంది సుజాత, సహకార సంఘ చైర్మన్‌గా నియమితులైన సంది నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజులను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఇటీవల నరసింహారావు మల్లవరం సహకార సంఘం చైర్మన్‌గా నియమితులయ్యారు. శనివారం ప్రభుత్వ విప్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి సహకారం అందించినందుకు ధన్యవాదములు తెలిపారు.అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం, వారి అవసరాలకు తీర్చడం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే అరిమిల్లి



**ఇరగవరం మేజర్ న్యూస్ :** డైనమిక్ ఎమ్మెల్యేగా పలువులు మన్ననలను పొందిన తణుకు శాసన సభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం గర్వకారణమని ఇరగవరం గ్రామ కమిటీ అధ్యక్షులు శీలబోయిన శ్రీను అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన అరిమిల్లి రాధాకృష్ణ జన్మదినవేడుకలు ఆయన ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ అన్నిరంగాలను గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేసిన రాధాకృష్ణకి మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 22 ఏ భూముల అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలి

**– ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలకు సంబంధిత విఆర్ఓలే బాధ్యులు**

**– తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమీక్ష**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో 22 ఏభూములపై అందిన అభ్యంతరాలను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం సాయంత్రం ప్రభుత్వ భూముల పరిరక్షణ, 22 ఏ భూములపై అందిన అభ్యంతరాల పరిష్కారం, తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 22 ఏ భూములపై 201 అభ్యంతరాలు అందాయని, వాటిలో పెండింగ్‌లో ఉన్న 125 దరఖాస్తులను నవంబర్ నెలాఖరులోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను పరిశీలించి అందుకు తగిన కారణాలను తెలియజేస్తూ తిప్పి పంపాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే అడ్డుకోకుండా నిర్లిప్తత ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. భూ సమస్యలకు సంబంధించి అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు అచ్యుత్ అంబరీష్, రమణ, సర్వే శాఖ ఏ డి అన్సారీ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, డిఎంహెచ్ఓ డా.పి.జె.అమృతం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 27వ తేదీన ఏలూరు జిల్లాలో పిజిఆర్ఎస్ రద్దు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో వాతావరణ శాఖ లి'మొంథా తుఫాన్' హెచ్చరికల కారణంగా ఏలూరు జిల్లాలో ఈ నెల 27వ తేదీన నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలు తెలిపారు. ప్రజలు గమనించాల్సిందిగా ఆయన కోరారు.

## జ్వరాలు నివారణపై ప్రజలకు అవగాహన



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** మండలంలోని సింగగూడెం గ్రామంలో చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్ ఏ ప్రసాద్ పర్యటించి గృహలను దర్శించారు,గ్రామం లో జ్వరాలు నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని చెప్పారు,ప్రతి ఒక్కరు తమ గృహాల పరిసరాలలో నీటి నీలువలు,చెత్త లేకుండా చేసుకోవాలని అన్నారు, ఇంటి పరిసరాలలో అనవసర కంటైనర్ లేకుండా చేసుకోవాలని, ఫ్రీజ్, కూలర్ లలో వ్యర్థ నీటిని వారానికి ఒకసారి మార్చాలని అన్నారు,నీళ్ల ట్యాంక్‌లపై మూతల ఉంచాలని చూచనలు చేసారు.జ్వరం అనిపిస్తే వెంటనే దగ్గర ఉన్న ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్తపూత,ఆర్ డి టి,ఎన్ ఎస్1 పరీక్షలు చేయించు కోవాలని కోరారు.ఈ అవగహన కార్యక్రమంలో సూపర్ వైజర్ యు. ఇమ్మిబాబు, ఎమ్ ఎల్ ఎచ్ పి లావణ్య, సబ్ యూనిట్ హెచ్ ఎస్ కె.శ్రీనివాదరావు, వి. వి ప్రసాద్, ఎ ఎన్ ఎమ్, ఆశాలు పాల్గొన్నారు.

## గ్రేట్ ఫుల్ గిఫ్ట్స్ సొసైటీచే 75 మంది మానసిక దివ్యాంగులకు అల్పాహారం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గ్రేట్ ఫుల్ గిఫ్ట్స్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక తంగేళ్ల మూడి సెయింట్ విన్సెంట్ పాల్ చారిటీ ఆఫ్ సిస్టర్స్ (మానసిక దివ్యాంగుల ఆశ్రమం)లో సుమారు 75 మందికి సొసైటీ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ దళిత నేత పొలిమేర హరికృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది కాలంలో గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు,సొంగా మధుసూదనరావు,యర్రా జయదాస్,సంఘ సభ్యులు వేయప్రాసలకొర్చి ఎన్నో ఒడిదుడుకులతో కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని, అలాగే నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. భవిష్యత్తులో అన్ని వర్గాల వారికి అవసరమయ్యే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సొసైటీ అభివృద్ధి పథంలో మరింతగా రాణించి ఉన్నత స్థితికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఫిర్యాల. పావని జ్యోతి మణి,చారిటీ సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.